విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 31 ఆగస్టు, 2025   4 పేజీలు

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ :ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: శాంతి భద్రతలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2025సెప్టెంబర్ 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది. 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే స్థానిక పోలీస్ అధికారి నుంచి ముందుగా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.ఎద్దైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంటే, పోలీస్అధికారి ఆ సమావేశాన్ని నిషేధించవచ్చు లేదా ఆంక్షలు విధించవచ్చు.అనుమతి లేకుండా మీటింగ్, ర్యాలీలు గానీ ఏమైనా నిర్వహిస్తే పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని యస్పిజి.కృష్ణకాంత్ తెలిపారు

అనధికార భవన నిర్మాణాలను ఉపేక్షించం: మేయర్

విశాలాంధ్ర బ్యూరో –నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార,అక్రమ నిర్మాణాలనుఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, తప్పనిసరిగా తొలగించి వేస్తామని మేయర్ స్రవంతి జయవర్ధన్ హెచ్చరించారు. స్థానిక ట్రంకు రోడ్డు లోని కనక మహల్ ప్రాంతంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికవిభాగంనుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నూతనంగా నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని మేయర్ గుర్తించి, నిర్మాణ జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులతో కలిసి శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతుల మేరకే నిర్మాణాలను చేపట్టాలని,అనుమతులను మించి అక్రమంగా చేపట్టే నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని హెచ్చరించారు. అనంతరం నిర్మాణం జరుగుతున్న భవన ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని అధికారులను మేయర్ ఆదేశించారు.పేద ప్రజలు చిన్నపాటి గుడిసెలను నిర్మిస్తుంటే జెసిబి లతో రాత్రికిరాత్రి తొలగించే అధికారులకు పట్టణం నడిబొడ్డున చేపట్టిన ఇంతటి భారీ అక్రమ నిర్మాణం కనిపించలేదా అని మేయర్ ప్రశ్నించారు. నిర్మాణాన్ని పిల్లర్ల దశలోనే తొలగించకుండా ఎందుకు ఇంత సమయం తీసుకున్నారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ రఘునాథ్, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటైనర్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నెల్లూరు నడిబొడ్డున, గాంధీ బొమ్మ, పొగతోట, ట్రంకు రోడ్డు, తదితర ప్రాంతాలలో విద్యుత్ హెచ్చుతగ్గులు నిరోధించడానికి కంటైనర్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్. పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం గాంధీ బొమ్మ 46 వ డివిజన్ వద్ద ఉన్న స్వతంత్ర పార్కులో నాలుగు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో ఏపీ ఎస్పీడీసీఎల్ సౌజన్యంతో నిర్మించనున్న కంటైనర్ సబ్‌స్టేషన్కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ నెల్లూరులో తొలిసారిగా కంటైనర్ సబ్‌స్టేషన్ను చేయడం జరిగిందని ఇది పూర్తిగా రిమోట్ ఆధారిత సబ్ స్టేషన్ అని తెలిపారు. మామూలుగా విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సుమారుగా ఐదు నుంచి పది ఎకరాల వరకు స్థలము అవసరం ఉంటుందని అయితే సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ స్థలంలో కంటైనర్ సబ్ స్టేషన్కు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. కంటైనర్ సబ్‌స్టేషన్కు కేవలం నాలుగు లేదా ఐదు సెంట్లు స్థలంలో రూపకల్పన చేయడం జరిగిందన్నారు. సుమారు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ హెచ్చుతగ్గులు లేకుండా నిరంతర విద్యుత్తును అందించే విధంగా ఉపయోగపడుతుంది అని తెలిపారు. సబ్‌స్టేషన్ ద్వారా దాదాపు 5000 మంది వినియోగదారులకు ఉపయోగం కలుగనుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ విజయం వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల తరలింపుపై ప్రాజెక్టులతో చర్చిస్తాం:కలెక్టర్

విశాలాంధ్ర–ముత్తుకూరు: ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు, సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల యాజమాన్యాలతో నేలటూరు పాలెం, నేలటూరు, నేలటూరు దళితవాడ, నెలలు గిరిజన కాలనీ, పైనాపురం పంచాయతీ దేవరదిబ్బ గిరిజన కాలనీ లను సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంపై చర్చిస్తానని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం కలెక్టర్ నేలటూరు గిరిజన కాలనీలో, పైనాపురం పంచాయతీ దేవర దిబ్బ గిరిజన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు వల్ల, సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల నుండి వెలువడే కాలుష్యం కారణంగా తమ గ్రామంలో అనేకమంది ఆరోగ్య సమస్య ఎదుర్కొంటున్నారు. అలాగే దేవర్తింపు గిరిజన కాలనీలో బూడిద చెరువు నుండి తమ గ్రామం పై పడమటి గాలి తోలినప్పుడల్లా వచ్చి బూడిద పడుతోందని, తాము తినే ఆహారంలోనూ, తాగే నీటిలోనూ, ఇళ్ల పైన ఇలా లోపల అంతా పడిపోతుందన్నారు. దీంతో తమకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రధానంగా శ్వాస కోశ వ్యాధులతో అనేకమంది ఇబ్బందులు పడుతున్నామని తమ గ్రామాన్ని సురక్షిత ప్రాంతాలు తరలించాలని కోరారు. అలాగే తాము ఉప్పు నీటి కాలువలపై ఆధారపడి జీవించేవారుమని, ప్రాజెక్టుల నుండి వచ్చే వ్యర్థాలను బకింగ్ హామ్ కెనాల్ అనుబంధ కాలువల్లోకి వదిలి వేయడం వల్ల మత్య సంపద కాలువల్లోకి రానమున తమకు జీవనాధారమైన మంచి సంపద దొరకక కొన్ని రోజులు పస్తులతో కూడా ఉండాల్సిన దుస్థితి నెలకొందని గిరిజనులు వాపోయారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి పై గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని అర్జీలు ఇవ్వడంతో తాము స్వయంగా పరిశీలించాలని ఉద్దేశంతో వచ్చానని ఇక్కడ ఉన్న పరిస్థితులను తమకు స్థానికులు వివరించడం జరిగిందని తెలిపారు. తాత్కాలిక పద్ధతి పైన రోడ్లు తాగునీరు వంటివి సమకూర్చుతామని, అలాగే పునరావాస కేంద్రాలకు సంబంధించి ఆయా ప్రాజెక్టుల యాజమాన్యాలతో కూడా చర్చిస్తానని తెలిపారు. ఇప్పటికే కొన్ని పనులు జరుగుతున్నాయని అయితే అవి త్వరగా జరిగేటట్లు చూస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగ సంతోష అనూష, తాసిల్దార్ స్వప్న, ఎండిఓ నాగమణి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో

అడ్డంగా దొరికిన కోటంరెడ్డి : కాకాణి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన నిర్వాకం నుంచి దృష్టి మళ్ళించేందుకే హత్యాయత్నం డ్రామాలు ఆ వీడియోలో ఉన్న వ్యక్తులంతా కోటంరెడ్డి పెంచి పోషించిన వారేనని వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించం అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. .నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యేల మీద హత్యా ప్రయత్నాలంటూ నెల్లూరులో కొత్త తరహా రాజకీయానికి కూటమి ప్రభుత్వం తెరదీసిందన్నారు. తమ పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడం నెల్లూరు ఎస్పీకి అలవాటైపోయిందన్నారు. కావలి ఎమ్మెల్యే మీద మాజీ ఎమ్మెల్యే హత్యాప్రయత్నం, కోవూరు ఎమ్మెల్యేకి నక్సల్స్ హెచ్చరిక అని హడావుడి చేసిన నాయకులు.. కొత్తగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మీద హత్యాయత్నంకు ప్లాన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపారన్నారు.. ఈ కేసులో ఎవర్ని అరెస్ట్ చేయాలో ఇంకా పోలీసులు ఖరారు చేసినట్లు లేరు. వైయస్ జగన్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి రాజకీయ భిక్ష పెడితే ఇప్పుడు ఆయన గురించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఆయన వ్యవహారం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దుతున్నట్టుగా ఉంది. పదవుల కోసం, చంద్రబాబు దగ్గర మార్కుల కోసం దిగజారి మాట్లాడుతున్నాడు. నిద్ర లేచింది మొదలు ఎవరెవర్ని ఏయే కేసుల్లో ఇరికించాలా అని ఆలోచించే శ్రీధర్‌రెడ్డి తనకేమీ తెలియదన్నట్టు మీడియా ముందు నీతులు మాట్లాడుతున్నాడు. కూటమి సర్కార్ ఏర్పడినప్పటి నుంచి సీఎం చంద్రబాబు వ్యవసాయాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని, రైతు సమస్యలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. జిల్లాలో ఉల్లి రైతుల ఆర్తనాదాలు సీఎం చంద్రబాబుకి వినిపించడం లేదు. మార్కెట్‌లో కిలో ఉల్లి రూ. 25లు ఉంటే, ఏపీలో మాత్రం రైతుల నుంచి కేవలం రూ.2 నుంచి రూ.4 లకే కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర కల్పించే దిశగా చంద్రబాబు ఆలోచన చేయడం లేదు. గతంలో 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు హంద్రీనీవా పనులు పూర్తి చేయలేదు. అని కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.

గిరిజన భూసమస్యల పరిష్కారానికి సువర్ణఅవకాశం

విశాలాంధ్ర-బిట్రగుంట: జిల్లాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశాన్ని కల్పించిందని, జిల్లాకలెక్టర్ ఆనంద్ ఆదేశాలమేరకు ఈనెల 6వతేదీన అన్నిరెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి వారి భూసమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లాసమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ భూమిరెడ్డి మల్లికార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారని, బోగోలు మండలతాసిల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అదేక్రమంలో సెప్టెంబర్ 1వతేదీన నాగులవరం, జక్కపల్లి గూడూరు 2వతేదీన తాళ్లూరు, బోగోలు 3న కోవురుపల్లి, మంగమూరు 4న విశ్వనాథరావుపేట, ఏనుగులు బావి 5న బిట్రగుంట, సిద్ధవరంవెంకటేశ్వర పాలెం 6న జువ్వలదిన్నె, సిఆర్ పాలెం గిరిజనప్రాంతాలలో ఆరుసంవత్సరాలు వయసుఉన్న గిరిజన పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాల ఆధారంగా, 7సంవత్సరాలు దాటిన వారికి దోమినల్ ధ్రువీకరణ పత్రాలను సిద్ధంచేసి ఆధార్ నమోదుచేయించవలసిందిగా ఆయా శాఖలఅధికారులను ఆదేశించి ఉన్నందున, ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలపరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం కోరారు.

యువకుడిపై హత్యయత్నం

విశాలాంధ్ర- కలువాయి:: యువకునిపై హత్యయత్నం చేసిన ఘటన మండల కేంద్రమైన కలువాయి నాయీబ్రాహ్మణ కాలనిలో చోటుచేసుకున్నది. వివరాలలోకి వెళ్తే కలువాయి నాయీబ్రాహ్మణ కాలనిలోని వినాయకుని మండపం వద్ద పూజ జరుగుతున్న సమయంలో అదే కాలనీలో ఉంటున్నటువంటి ఒకవ్యక్తి బైక్ పై అటుగా మితిమీరిన వేగంతో అటుగా రావడంతో అక్కడ ఉన్నటువంటి ఒకవ్యక్తి అతనిని ఎందుకలా వేగంగా వస్తున్నావు చిన్నపిల్లలు ఉన్నారని వెళ్ళమని అడగగా అతనితో గొడవకుదిగి ఉదయంలోపు నిన్ను చంపేస్తానని బెదిరించి అక్కడినుండి వెళ్లిపోయి. శనివారం తెల్లవారుజామున మరో ఇద్దరని తీసుకునివచ్చి ఆ వ్యక్తి అనుకోని అక్కడ నిద్రిస్తున్న వేరే వ్యక్తి పై కారంపొడి చల్లి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అది గమనించిన చుట్టూ ప్రక్కలవారు అడ్డుకుని పోలీస్ లకు పిర్యాదు చేయగా అక్కడికి వచ్చిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకోగా హత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి మాత్రం పోలీస్ లతో గొడవకి దిగి పారిపోయాడు.

లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 లకు శ్రీ స్వామి వారికి అభిషేకం, గం. 10. 30. కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, నేత్రానందంగా దర్శించుకున్న భక్తు లు మరియు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మం గళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సం ఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శిం చి తీర్థ ప్రసాదములు స్వీకరించినా రు.భక్తులకు ఎటువంటి లోటుపా ట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమి షనర్ మరియు కార్యనిర్వహణాధి కారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షనలో నిర్వహించడం జరి గింది.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి

ఈ శనివారం ఆదాయం రూ10,91,095రూ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 10,91,095రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ8,900 రూ,కుంకుమార్చన ద్వారా రూ22,000లు , తలనీలాలద్వారా రూ47,325 లు,వాహన పూజలద్వారా రూ.4,660లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3,10,900లు , స్థల పురాణం ద్వారా రూ.280 లు,రూముఅద్దెలు ద్వారా రూ.30,990లు , కవర్లు ద్వారా రూ.7,400లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ1,79,820లు,అన్న ప్రసాదముద్వారా రూ 4,45,820రూపాయలు, ఇతర విరాళాలు.రూ, 30,000లు, వివాహముల ద్వారా రూ 3,000లు,మొత్తం 10,91,095రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

గ్యాస్ లీక్ తో ఇబ్బంది పడుతున్నాం

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్టు పోర్టులో నౌకల నుండి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్లకు పిట్టర్ గ్యాస్ నింపే సమయంలో అప్పుడప్పుడు గ్యాస్ను బయటకు వదులుతున్నారని అందువల్ల ఆ గ్యాస్ లీక్ అయిన సమయంలో గ్రామంలోని ప్రజలకు కొంతమేర శ్వాస సంబంధిత సమస్య ఎదురవుతుందని ఈ సమస్యను పరిష్కరించాలంటూ కృష్ణపట్నం, గోపాలపురం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఆనంద్ కు తెలిపారు. తమ గ్రామం కృష్ణపట్నం పోర్టు లో జరుగుతున్న ఎగుమతులు దిగుమతులు కారణంగా తమ గ్రామాలు కాలుష్యంతో నిండిపోయాయని, తమ గ్రామాన్ని సురక్షిత ప్రాంతాన్ని తరలించాలంటూ ఇటీవల గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఆనందం కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీంతో కలెక్టర్ ఆనంద్ శనివారం గోపాలపురం గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణపట్నం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, కృష్ణపట్నం పంచాయతీ నాయకులు రాగల శివకృష్ణ, గోపాలపురం నాయకులు పగడాల సతీష్ లు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు లో జరుగుతున్న బొగ్గు దిగుమతలు, ట్విట్టర్ గ్యాస్ కారణంగా తమ గ్రామాలు కాలుష్యంతో పూర్తిగా నిండిపోయాయన్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా ఏ ఇంటి మీద చూసిన ఇంటిలోని పాత్రలపైన సైతం బొగ్గు పడిపోతుందని, అలాగే ఫిట్టర్ గ్యాస్ నౌకనుండి స్టాక్ పాయింట్ లో ఉన్న ట్యాంకర్లకు నింపే సమయంలో అప్పుడప్పుడు గ్యాస్ లీక్ అవుతుందని ఆ సమయంలో శ్వాస పీల్చుకోవడం కొంత ఇబ్బందికరంగా మారుతోందని అందువల్ల తమ గ్రామాల అనేకమంది పలు ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారని తమ గ్రామాన్ని కూడా సురక్షిత ప్రాంతాన్ని తరలించి తమని ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు. అలాగే సరి హద్దు రాయి కూడా మార్చాల్సి ఉందని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగ సంతోషి అనూష, తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్లకు వెంటనే జీతాలు ఇవ్వాలని

ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతి

విశాలాంధ్ర-ఆత్మకూరు:: ఇమామ్,మోజాన్లకు 9 నెలల నుండి జీతాలు ఇవ్వక పోవడంతో వాళ్లు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను ఆవాజ్ కమిటీ జిల్లా నేత యజ్దాని ఆర్డీవో కు వివరించారు.ఇమామ్,మోజాన్లకు ఇవ్వాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలంటూ, ఇప్పుడు ఉండే ఖర్చులరీత్యా వాళ్ళ గౌరవ వేతనాన్ని పెంచాలంటూ ఆయన కోరారు. ఈ విషయం గురించి ఆర్డీవో స్పందించి మీ సమస్యను ప్రభుత్వానికి నివేదించి సమస్యను పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా నాయకులు యస్దాని సల్మాన్,ఖాజా రహమతుల్లా. ఆషికిన్, ఫారుక్, ఆదిల్, నసీర్, హర్షద్,ఆత్మకూరు ప్రాంత మసీదుల ఇమామ్, మౌజన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని కోటూరు పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 80 నందు గల ప్రభుత్వ భూమిని స్థానిక ఉండే కొందరు దర్జాగా కబ్జా చేశారు. గ్రామస్తులు శుక్రవారం వినాయక చవితి ఉత్సవాల్లో ఉండగా అర్ధరాత్రిలో ప్రభుత్వ భూమిని చదును చేసి , దున్నించారు . నేషనల్ హైవే కి దగ్గరగా ఉండటంతో ఇటీవల భూ కబ్జాలు మండలంలో అధికమయ్యాయి. అడ్డగించాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై గ్రామస్తులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కానీ భూ ఆక్రమణలు మాత్రం ఆగడం లేదు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన నాయకులు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: .వలేటివారిపాలెం మండలంలోని చుండిగ్రామం లో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ని చుండి తెలుగుదేశం మండల పార్టీ యువనాయకులు చెరువుపల్లి సాంబయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చెరువుపల్లి సాంబయ్య మాట్లాడుతూ స్మార్ట్ కార్డులతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందవచ్చని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రేషన్ ప్రక్రియలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీని కలిసిన జడ్పిటిసి

విశాలాంధ్ర- కలువాయి : తిరుపతి పార్లమెంట్ సభ్యులు యం గురుమూర్తిని శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో కలువాయి జడ్పిటిసి సభ్యులు బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు మండలంలో జరుగుతున్న రాజకీయ స్థితిగతులు పై చర్చించారు ఆయనతోపాటు నరసింహారెడ్డి ఉన్నారు.

మహిళలచే వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:మూలపేట కోనేటి మిట్టలొ పూర్తి గా మహిళ ల ఆధ్వర్యంలో వేడుకలునిర్వ హించారు. మహిళలందరు కలుసుకొని ఒక కార్యక్రమం చేపట్టాలని అనుకున్నారు.తక్షణమే ఆచరించారునెల్లూరు నగరంలోని మూలపేట కోనేటి మిట్ట లొ ఈ సారి వినాయక చవితి వేడుకలు తాము నిర్వహిద్దామని అనుకోని అందరి సహకారం తో తమ వీధిలో వినాయక మండపాని ఏర్పాటు చేశారు.బుధవారం తాత్కాలిక వినాయక స్వామి విగ్రహం నెలకొల్పేరు. సాయంత్రం పూజా కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీ ధర్ రెడ్డి నిర్వహించారు.చవితి వేడుకలో భాగంగా గురువారం మధ్యాహ్నం రావి విజయలక్ష్మి అన్నదానం చేశారు..ఈ కార్యక్రమంలొఉత్సవ నిర్వాహకులు నాగలక్ష్మి,ఇంటి శ్రీదేవి. విజయలక్ష్మి తాతి రెడ్డి లక్ష్మి ప్రియ. సునీత సింగ్. శ్రావ్య. తదితరులు పాల్గొన్నారు..

సుబ్రమణ్యం మృతి కెసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని తేగచర్ల గ్రామం లోని యానాది కులం కు చెందిన కందుకూరు సుబ్రమణ్యం గుళికలు మింగి మృతి చెందాడని ఏఎస్ ఐ వేఔకటే శ్వరావు తెలిపారు. టెస్టు వివరాలు తెలియజెస్తూ.తేగచర్ల లో పుణ్య లక్ష్మీనారయణ తోటలో కాపాలవుంటున్న తండ్రి కందుకూ రు పోలయ్య కోడుకు కందుకూరు సుబ్రమణ్యం(20) శుక్రవారం తండ్రి కొడుకులు డబ్బుల విషయం లో డబ్బులు వివ్వలేదని కోడుకు సుబ్రమణ్యం గుళికలు మింగి మధ్యాహ్నం 3.30 గం లకు గుళి కలు మింగానని చెప్పడంతో రాపూరు ప్రభుత్వ ఆసుపత్రి తీసు కోని రాగా ప్రథమ చికిత్స అందించి మేరుగైన చికిత్స కోరకు గూడూరుకు రేఫర్ చెయడం తో గూడురు పోవు మార్గ మధ్యలో మృతి చెందడంతో గూడూరు ప్రభుత్వ హస్పేట ల్ లో శవపరీక్ష లు నిర్వహించడం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ వేంకటే శ్వర రావు తెలిపారు.

ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలు త్వరగా ఇవ్వాలి

డిఆర్ఓకు ఆవాజ్ వినతి

విశాలాంధ్ర- నెల్లూరు: గత 9 నెలలుగా ఇమామ్, మౌజన్ లకు పెండింగ్లో ఉన్న గౌరవవేతనాలు ఇవ్వాలని ఈ రోజు నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారి గాకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, నగర కమిటీ సభ్యులు షేక్ సమీవుల్లా పాల్గొన్నారు.

ముగిసిన గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలం లో గణేష్ ఉత్సవాలు చాల గ్రామాలలో మూడురోజులు నిర్వ హించి శనివారం నిమజ్జనం సం బరాలతో నిర్వహించారు. రాపూరు టౌన్ లో మూడురోజులు జరిగిన గణేష్ ఉత్సవాలలో మూడవ రోజు నిమజ్జన ముందు గణేషుని లడ్డు ప్రసాదం వెలంలో దక్కించుకోన్న రాపూరు లోని కోత్తపేట శ్రీనివాసా మహల్ సెంటర్ లో ఏర్పాటు చెసిన గణెష్ లడ్డు ప్రసాదం గంగిశెట్టి నాగ నితిన్ కళ్యాణ్(బన్ని) 19 వేలకు దక్కించుకోన్నారు. సిద్దలయ్య సేంట ర్ లో ఏర్పాటు చేసిన గణేషుని పెద్ద,చిన్న లడ్డు ప్రసాదాలు, పెద్ద లడ్డు 40 వేలకు సిరిచెర్ల సురెష్, చిన్న లడ్డు 15 వేలకు వెలుగోటి పవన్ దక్కించు కోన్నారు. మద్దుల మడుగు సేంటర్ కృష్ణ మందిరం లో ఏర్పాటు చెసిన గణెష్ లడ్డు ప్రసా దం 13 వేల కు దక్కించు కున్నారు. పాత లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం 23 వేలకు దక్కించు కోన్నారు. గణేష్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం 13 వేల ఐదు వందలకు దక్కించుకోన్నారు. రాపూరు 5 రోజు జరిగే గణేష్ ఉత్సవాలలో శివాల యం లో ఏర్పాటు చెసిన గణేష్ ఉత్సవాలలో శనివారం మద్యా హ్నం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పిల్లలచె భరతనాట్యం సాంస్కృతిక కార్య క్రమాలు,ఆదివారం నిమజ్జనం వేడుకలు జరుగును. కోత్త హరిజన వాడలో 5 రోజుల గణేష్ ఉత్సవా లలో 5 వ రోజు ఆదివారం మధ్యా హ్నం అన్నదానం నిర్వహించి సాయంత్రం నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తారు.

వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించాలి

విశాలాంధ్ర- కందుకూరు : స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి నివాళి కార్యక్రమాలను కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించి ఆ మహానేతకు ఘన నివాళి అర్పించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని మననం చేసుకొని ఆ మహనీ యునికి ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు దివంగత మహానేత విగ్రహానికి నివాళులు అర్పించాలని విగ్రహం లేని ప్రాంతంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఘనంగా నివాళు లు అర్పించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు తెలిపారు.

తెలుగు భాష విశిష్టతపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో తెలుగు భాష విశిష్టతపై అవగాహన పెంచుకొని మాతృభాష ను అభిమానించాలని కావలి పట్టణ కార్యదర్శి మరియు లోక్ అదాలత్ సభ్యులు మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం తెలుగు భాష విశిష్టతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేసి ప్రభుత్వ అన్ని శాఖల్లోనూ, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే అమలు చేయాలని కోరారు. పాఠశాల ఏజీఎం భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు భాష సంస్కృతులను పరిరక్షించి తెలుగు ను సుసంపన్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రిన్సిపాల్ రాజేష్,తెలుగు ఉపాధ్యాయులు తెలుగు జ్ఞానపీఠం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పదనం పై జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు భాష పితామహులు లు గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారిని స్ఫూర్తి గా తీసుకొని కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు తెలుగు ప్రాచీన భాషగా దాని యొక్క విశిష్టత పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని తెలుగు భాషను సుసంపన్నం చేయాలని కోరారు.

ప్లానింగ్ షార్ట్ ఫాల్స్ క్లియర్ చేసి నిర్మాణాలకు అనుమతించండి: డిటిసిపి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాల అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులకు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విద్యుల్లత సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, నుడా సంస్థలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికార, అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులుజారీ చేయాలనిఆదేశించారు. నూతన భవన నిర్మాణాలకు సంబంధించి, ప్లాన్ అనుమతుల గురించి వార్డు పరిధిలో భవన యజమానులకు అవగాహన కల్పించి ప్రతీ నిర్మాణం అనుమతులు మేరకు జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. లాగిన్ లలో ఏలాంటి ఫైళ్లు పెండింగ్లో ఉంచుకోకుండా షార్ట్ ఫాల్స్ అన్నిటినీ క్లియర్ చేసేందుకు సంబంధిత నిర్మాణదారులతో సంప్రదించి అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. సంబంధిత షార్ట్ ఫాల్స్ ను ఉన్నతాధికారులకు తెలియజేసి వేగవంతంగా క్లియర్ చేయించాలని తెలిపారు. అనధికార లేఔట్లను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లా డుతూ వార్డు సచివాలయ ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యద ర్శులు ఇప్పటివరకు వార్డుల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జారీ చేసిన నోటీసులు, ఛార్జ్ షీట్ల వివరాలు, కనబర్చిన పురోగతిని నివేదిం చాలని సూచించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సచివాలయ పరిధిలో పర్యటించి నూతన నిర్మాణాలను గుర్తించాలని, అదేవిధంగా రోడ్లపై ఉన్న ఆక్రమణలు, రోడ్డు మార్జిన్ దాటిన షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఇతర అనధికార ప్రకటనలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ , డిప్యూటీ డైరెక్టర్, వరప్రసాద్, శ్రీనివాసులు, సిపి హిమబిందు, ఏసిపి లు, టిపివోలు, టిపిబిఓ లు, నుడా అధికారులు,వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అనుమానస్పద మృతి:ఎస్ఐ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని నవా పేట ఎస్ సి కాలనిలో శనివారం ఉద యం అంకు పల్లి మౌనిక వివాహిత అనుమాన స్పదంగా మృతి చెందిం దని కెసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ వేంకట్ రాజె ష్ తెలిపారు. వివారలు తెలియజె స్తూ నవాపేట ఎస్ సి కాలనిలో అం కు పల్లి మౌనిక భర్త సాయి కుమార్ తో వివాహం జరిగి 6 సంవత్సరా లు అయినదని. పిల్లలు లెరు. ఇంట్లో పడిపోయి వుండగా చూడగా మృ తి చెంది వుండడం తో సమాచారం అందడంతో అనుమాన స్పద మృతి గా కెసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వేంకట్ రాజెష్ తెలిపారు.

మా భూములు ఇవ్వం: గిరిజన మహిళలు

విశాలాంధ్ర - ఉలవ పాడు : భూ సేకరణ బాధిత ప్రాంతమైన కరేడు రామకృష్ణాపురం లో రెవిన్యూ,సచివాల అధికారులు హౌస్ హెూల్డ్ సర్వే నిర్వహిం చాలని ప్రయత్నించారు. ఈ సర్వేలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ పాల్గొన్నారు. ఆయన మీ లైవ్ లీ హుడ్ ఏంటని గిరిజనులు అడుగుతుండగా, స్థానిక గిరిజన మహిళలు ఆయనను ఎదుర్కొని మీరు మాకు చేసిన మేలు చాలు, మేమేం మా వివరాలు చెప్పము. మా ఇండ్లు మా భూములు ఇవ్వము మీరు ఇక్కడి నుంచి వెళ్తే బాగుంటుందని తేల్చి చెప్పారు. దీనికి సబ్ కలెక్టర్ అమ్మ మేము మీ భూములు, మీ ఇండ్లు ను తీసుకోవటానికి ఇక్కడికి రాలేదు అని ఎంత సర్ది చెప్పినా గిరిజన మహిళలు వినలేదు. సబ్ కలెక్టర్ ఎంత చెప్పినా గిరిజన మహిళలు వినలేదు. పైగా దీటుగా ఎదుర్కొని సమాధానం ఇచ్చారు. మీరు, అధికార పార్టీ అండ తో ఇండోసోల్ కంపెనీ వాళ్లకే మేలు చేస్తారు తప్ప, మాకు ఏమీ చేయరులే అని అన్నారు. ప్రభుత్వ అధికారులు మీరంతా మా బ్రతుకుదెరువు మీద దెబ్బ కొట్టి, మమ్ములను ఇక్కడి నుంచి ఖాళీ చేయించాలనే ప్రయత్నాల్లో ఉన్నారు. మేము ఈ గ్రామాన్ని వదిలి ఎక్కడికి పోము. ఉన్న అభివృద్ధి చాలు. మాకు మీరిచ్చేఉద్యోగాలు వద్దు. మేము ఇండ్లను ఖాళీ చేసే పరిస్థితి లేదు. ఇక మీరు వెళ్ళండి అని, ఇక్కడ మీకు ఎవరూ సహకరించమని తెగేసి చెప్పారు. దీంతో సబ్ కలెక్టర్ హిమ వంశీ తాను మీ భూములు తీసుకోవటానికి రాలేదు. మీకు ఉద్యోగాలు ఇవ్వటానికి వచ్చాను. అని చెప్పగా ఇప్పటివరకు మీరు ఇచ్చిన ఉద్యోగాలు చాలు. మీరిచ్చే ఉద్యోగాలతోనే మేము బ్రతకడం లేదని మాణికల సుజాత అనే గిరిజన మహిళ మాటకు మాటతో సమాధానం ఇచ్చారు. దీంతో గిరిజనులు అడిగిన ప్రశ్నలకు కందుకూరు సబ్ కలెక్టర్ ఏం సమాధానం చెప్పలేక పోయారు. కందుకూరు సబ్ కలెక్టర్‌ను ఎదుర్కొని, ఇంటింటికి నిర్వహించే హౌస్ వోల్డ్ సర్వేను ఆపి, చేసేదేమీ లేక అక్కడనుండి సబ్ కలెక్టర్, ఉలవపాడు తహశిల్దార్ శ్రీను వాసులు వెనతిరిగారు. ప్రతిఘటించిన వారిలో గిరిజన నాయకులు పొన్నం రామలక్ష్మమ్మ, మాణికల శిరీష, మల్లవరపు లలితమ్మ, ఎం సుజాత, కత్తి సుజాత, చెవూరి.రాంబాబు, వెంకారెడ్డి, అంకమ్మగారు తదితరులు ఉన్నారు

సమస్యలపై వినతి పత్రాల అందజేత

విశాలాంధ్ర-కావలి: వాయునందన ప్రెస్ రోడ్డు , 37 వ వార్డులో నాలుగు మునిసిపల్ వార్డులకు సరఫరా చేసెఅపరిశుభ్ర వాతావరణంలో ఉన్న మునిసిపల్ మంచినీటి సంప్ పరిసరాలను శుభ్రం చేయాలని మునిసిపల్ కమిషనర్ కు కావలిలోని రైల్వే స్టేషన్ మాస్టర్ కు స్టేషన్ పరిస్థితిపై ఎల్డర్స్ క్లబ్ శనివారం ఉదయం మునిసిపల్ కమిషనర్ ని మేనేజర్‌ని కలవడం జరిగింది. ఎంతో కాలంగా 37 వ వార్డు లోని వాయునందన ప్రెస్ రోడ్డుఉన్న పట్టణం లోని,నాలుగు వార్డులకు మంచినీటి సరఫరా చేసే మునిసిపల్ మంచినీటి సంప్ దుర్గంధం వెదజల్లుతూ అక్కడ ఏర్పడిన గుంత లో కోళ్లు కుక్కపిల్లలు పడటం జరుగుతూ ఉండటం సంప్ పరిసరాలు అత్యంత అధ్వానంగా ఉంటున్న నేపథ్యంలో ఈ రోజు కావలి ఎల్డర్స్ క్లబ్ బృందం ఆ ప్రాంతంలో ఉన్న సంప్ పరిసరాలను తక్షణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, సంప్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్కడ నోటీస్ బోర్డ్ పెట్టి ఎప్పుడెప్పుడు సంప్ ను శుభ్రపరచేదీ వ్రాసి ఉంచాలని కమిషనర్ ని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మునిసిపల్ మేనేజర్ ని కూడా కలవడమైంది వారు సానుకూలంగా స్పందించారు అదే విధంగా ఎల్డర్స్ క్లబ్ బృందం కావలి రైల్వే స్టేషన్ కు వెళ్లి, స్టేషన్ మాస్టర్ గారిని కలిసి కావలి వస్త్ర వ్యాపారంలో రెండవ ముంబయి గా పేరుగాంచిన పట్టణమని, ఈ పట్టణంలో విస్తీర్ణంగా ఏరియా ఆస్పత్రి , ఇంజనీరింగ్ కళాశాలలు , డిగ్రీ , జూనియర్ కళాశాలలు ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విస్తరించి ఉందని రోజుకు ఎన్నో పనులమీద రాకపోకలు సాగించే ప్రయాణికులు రెండువేల పైగా ఉన్నారని , కావలి రైల్వే స్టేషన్ నాలుగవ కేటగిరీగా ఉందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గూడూరు , తిరుపతి , చెన్నై నగరాలకు వెళ్లే ఎక్స్ప్రెస్ రైళ్లు కావలిలో స్టాపింగ్ లేక ఎందరో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ యా ట్రైన్లు కావలిలో కూడా ఆగేలా చర్యల కోసం డివిజనల్ మేనేజర్ ద్వారా ఏర్పాట్లు చేసేందుకు తమ విన్నపాలను పంపాలని వినతిపత్రాన్ని అందజేశారు. నిర్మాణంలో ఉన్న రైల్వే స్టేషన్ లో ఉన్న లిఫ్ట్ ను త్వరగా పూర్తి చేస్తే ., వయోవృద్ధులు , గర్భిణి స్త్రీలు , దివ్యాంగులు , పడిబిడ్డతల్లులకు ఇబ్బందులు కలగకుండా ఉంటుందని కూడా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కావలి ఎల్డర్స్ క్లబ్ ఇలా ఎన్నె న్నో ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపడుతుందని క్లబ్ సెక్రటరీ కె. గోపీకృష్ణ, అధ్యక్షులు జేబిమ్ నాయుడు ట్రెజరర్ విద్యా సాగర్ ఇతర కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈరోజు మునిసిపల్ కమి షనర్ - మేనేజర్ మరియు రైల్వే స్టేషన్ మాస్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించిన ఎల్డర్స్ క్లబ్ బృందంలో గౌరవాధ్యక్షులు బాలయ్య, జాఫర్ ఖాన్, జెబిఎం నాయుడు, కె గోపీకృష్ణ,సింగయ్య, బాబూరావు, విద్యాసాగర్ , వెంకటేశ్వర్లు, సి. శారద, రమణయ్య , నాగరాజు, నారాయణ తదితరులు ఉన్నారు

తనకు కనీసం సమాచారం ఇవ్వలేదు: కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న ఒక వీడియో చూసి షాక్‌కి గురయ్యా. హుందా రాజకీయాలకు చిరునామా అయిన నెల్లూరులో రౌడీ షీటర్లు మాట్లాడుకోవడం చూశానని తనను చంపేయాలని రౌడీ షీటర్లు అందరూ మాట్లాడుకున్నారన్నారు. వెంటనే ఎస్పీకి ఫోన్ చేయగా మూడు రోజుల ముందు నుంచే తమ నోటీసులో ఈ వీడియో ఉందని చెప్పారు. కనీసం తనకు సమాచారం ఇవ్వలేదన్నారు.. నేను ఎవరిపై ఆరోపణలు చేయలేదు, ఎవరి గురించి మాట్లాడలేదు. గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే వైసీపీ, వారి సోషల్ మీడియా,వారిరోతపత్రిక తడుముకుంటోంది. వైసీపీ బాధ్యతల్ని మర్చిపోయి అసెంబ్లీకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కుట్ర అంటూ వైసీపీ ప్రచారం చేసింది.ఆసంప్రదాయం మా కుటుంబంలో లేదు. రాజ్యం కోసం సొంత ఇంట్లో వాళ్ళని చంపే రాజకీయం మీ డిఎన్ఏ లో ఉంది. బెదిరింపులకి నేను భయపడను, విఆర్ కళాశాల నుంచే పోరాటాలు చేశా. విద్యార్థి నేతగా రౌడీలని తరిమిన చరిత్ర నాది. నా చరిత్ర వైసీపీ నేతలకు బాగానే తెలుసు, చాలా కాలం వాళ్లతో కలిసి పని చేశా 25 ఏళ్ళు రాజ్యం మాదే అని జగన్ మాట్లాడుతున్న రోజుల్లోనే జగన్ ని వదిలి బయటకు వచ్చా. అప్పుడు కూడా నన్ను, నా కుటుంబ సభ్యులని బెదిరించారు. ఆ నాడే నేను దేనిని లెక్కచేయలేదు. బండికి కట్టి తీసుకువెళ్లి లేపేస్తా అని ఒకడు అన్నాడు. అప్పుడే బయపడలేదు. మేము తప్పు చేయం, భయపడం. నా కార్యకర్తల కోసం కొండలనైనా, బండలనైనా ఎదుర్కొనే నైజం నాది, ఈ విషయాన్ని వైసీపీ గుర్తు పెట్టుకోవాలి. నా మీద ఎన్ని వీడియోలు అయినా వైసీపీ సోషల్ మీడియాలో పెట్టుకోండి. అధికారంలో ఉన్నా, లేకున్నా నేను వారి కుటుంబ సభ్యుడిని అని కార్యకర్తలు, ప్రజలు నన్ను నమ్మి నా వెంటే ఉన్నారు, అనే ధైర్యమే నన్ను రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడిందని శ్రీధర్ రెడ్డి అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు ని చూసి వైసీపీ నేతలకు బాధ. నన్ను చంపితే డబ్బు ఇస్తామన్న వారు ఎవరు అనేది పోలీసు శాఖ తేల్చాలి. తన అభిమానులు ఎవరు ఎలాంటి భయాందోళనకు గురి అవ్వద్దు. వైసీపీ హయాంలోనే నాకు ఇద్దరు గన్ మెన్ లని తొలగిం చారు.అప్పుడే మిగిలిన ఇద్దరి గన్ మెన్లని కూడా వెనక్కి పంపించా. నాకు గన్ మెన్లు లేని రోజుల్లోనే కార్యకర్తలు నాకు అండగా నిలిచారు.నేను అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా నాకార్యకర్తలు నాకు కొండంతఅండగా ఉన్నంతవరకు నాకు ఏమీ కాదని ధైర్యం నాకున్నదని, ఎవరు ఎన్ని బెదిరింపులు చేసినా భయపడేది లేదని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఏఎంసీ డైరెక్టర్‌గా గునుకుల విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - నెల్లూరు: కూటమి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి, కూటమి విజయానికి కృషి చేసిన జనసేన వీర మహిళ , జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసారు. పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం లో ఛైర్మన్ , వైస్ ఛైర్మన్ డైరెక్టర్లతో కలిసి గునుకుల విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేసారు . ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం శ్రమిస్తామన్నారు. మార్కెట్లో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించే విధంగా, పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. రైతుల కోసం సదుపాయాలను విస్తరించి, వ్యవసాయ రంగం మరింత లాభదాయకంగా మారేలా కమిటీ కష్టపడుతుందని అన్నారు.ఈ బాధ్యతను జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ అవకాశం నాకు లభించడం వెనుక నా కుటుంబం, పార్టీ కార్యకర్తలు, నాయకుల కృషి ఉంది. జనసేనకు అండగా నిలబడి పనిచేసిన ప్రతి కార్యకర్త ఈ విజయంలో భాగస్వామ్యమని అన్నారు. అలాగే తనకు ఇటువంటి గొప్ప అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి పొంగూరు నారాయణ కి , నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి , ఏపీటీడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినరు.

తెలుగు భాష దినోత్సవం, క్రీడా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవ మరియు క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించబడిన సమావేశంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవి కుమార్ తెలుగు భాష అభివృద్ధికి గిడుగు వారు చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. వ్యవహారిక భాషా ఉద్యమంలో భాగంగా గిడుగు రామమూర్తి చేసిన కృషికి ఫలితంగా తెలుగు భాషకు జరిగిన మేలు మాటల్లో చెప్పలేనిదని తెలుగు భాషా అధ్యాపకులు డా .కె .సుజాత తెలియ చేశారు. పలువురు విద్యార్థులు వారి రచించిన కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు, ఐక్యుఏసి కో- ఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాలబాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే నరేష్ రాజా, పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె ఆర్ కరుణ కుమార్ గత రెండు రోజులుగా వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు కళాశాల విద్యార్థులతో క్రీడా అవగాహన ర్యాలీని నిర్వహించారు మరియు కార్యక్రమంలో వాలీబాల్ అథ్లెటిక్స్ లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగు క్రీడల్లో విద్యార్థులు పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

కొత్త లోక సినిమా టైటిల్‌పై దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-కావలి: కొత్త లోక పేరుతో తెలుగులో లేని కొత్త పదంతో తెలుగు భాషా దినోత్సవం నాడు విడుదల అయిన సినిమా.తో దిగ్భ్రాంతికి గురైన తెలుగు భాషా భిమానులు. కావలి వేంకటేశ్వర థియేటర్ వద్ద ఆ సినిమా పోస్టర్ టైటిల్ కి పూలమాల వేసి, మేనేజర్ రమణా రావు కి పుష్ప గుచ్ఛం అందించారు"కొత్త లోక లాంటి పదాలతో తెలుగు భాష ను..ఖూనీ చేయవద్దని కోరుతూ... కావలి వెంకటేశ్వర థియేటర్ మేనేజర్ కి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఆ సినిమా నిర్మాత, దర్శకుడు కి తమ ఆవేదన తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. పరభాష టైటిల్ తో వచ్చిన సినిమాలు అదొక రకమని, కేవలం తెలుగు భాషు గా చూపిస్తూ ఇప్పటి వరకు ఏ తెలుగు వాడికి తెలియని విధంగా కొత్త పదంతో వచ్చిన కొతలోక టైటిల్ భవిష్యత్తు లో తెలుగు భాష విధ్వంసం కు దారి తీస్తుందని ఈ విషయం లో భవిష్యత్తు లో ఎవరూ వ్యవహరించకుండా చేయాలని మేనేజర్ రమణా రావు ని సీనియర్ జర్నలిస్టు జయప్రతాప్ రెడ్డి, అమ్మ ఆదరణ సంస్థ ఛైర్మన్ నున్నా మురళి, బి.సి. ఐక్య వేదిక ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి వరప్రసాద్ తదితరులు కోరారు. ఈ విషయం లో సెన్సార్ వారు కానీ, అనువాద నిర్మాత, దర్శకుడు, రచయిత లు కానీ దృష్టి పెట్టక పోవడం విచారకరమని జయప్రతాప్ రెడ్డి కోరారు.

యువతకు క్రీడలు, ఆధ్యాత్మికత అవసరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: యువత చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల, ఆధ్యాత్మికత కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరచాలని అప్పుడే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శనివారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసినవినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కొత్తపాలెం యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరు కూడా యువతి యువకులందరూ కూడా కలిసికట్టుగా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజ శ్రేయస్సు కొరకు చేయి చేయి కలిపి అందరూ సమానమే అయినటువంటి విధానంతో ముందుకు నడుస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి, రహీం భాయ్ , బోలా అశోక్, మస్తాన్ , చిన్న, టెలికం గిరీష్ కొత్తపాలెం టీం పాల్గొన్నారు .

ఆర్ఆర్ కన్వర్షన్ హాల్ ను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ స్థానిక మైపాడు గేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్ఆర్ కన్వర్షన్ హాల్ ను, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జ్యోతిప్రజ్వల నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాల నుంచి ఆర్ఆర్ క్యాటరింగ్ పేరుతో తాళ్లూరు రాము, రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. గతంలో బెంగళూరులో ఆయన చిన్న హోటల్ ప్రారంభించారని తెలిపారు. అనంతరం నెల్లూరులో సుమారు 17 సంవత్సరాల నుంచి ఆర్ఆర్ క్యాటరింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఆర్ఆర్ క్యాటరింగ్ నగర వ్యాప్తంగా మంచి ప్రసిద్ధి అని అన్నారు. భవిష్యత్తులో నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు ఆయన, వ్యాపారాలను విస్తరింపజేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కన్వర్షన్ హాల్ ప్రొప్రైటర్ తాళ్లూరు రాము, ఆయన సతీమణి తాళ్లూరు మమత, సూరిశెట్టి ఉమా, ఆర్మాట్ కుమార్, తాళ్లూరు దేదీప్య, కప్పెర రేవతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత ధ్యాన, యోగ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ : శ్రీ రుషి శక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఉచిత ధ్యాన, యోగా శిక్షణ కార్యక్రమం చేస్తున్నట్లు నిర్వాహకులు సిహెచ్. రఘురాం శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.రామ్మూర్తి నగర్ పద్మావతి కళ్యాణ మండపంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పది రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణలో సూర్య నమ స్కారాలు, ఆసనములు, ప్రాణామాయం, క్రియలు, ధ్యానము, ఆక్యు ప్రెజర్, మ్యాగ్నెటిక్ తెరపి, బ్రీతింగ్ టెక్నిక్స్, సర్వయోగ అనాటమీ తదితర యోగాసనాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వాళ్లు తమను సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సబ్ కలెక్టర్ దామెర హిమ వంశి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గం లోని పలు సమస్యలపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ తో చర్చించారు..

మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సేవలో ఇంటూరి, కాకర్ల

విశాలాంధ్ర- వలేటివారి పాలెం.వలేటివారిపాలెం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యేలకు అందజేశారు.కందుకూరు పట్టణానికి చెందిన యాక్సిస్ బ్యాంక్ వారు నూతన కంప్యూటర్ ను ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు కాకర్ల సురేష్ చేతుల మీదగా ఆలయ అధికారులకు అందజేశారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే లు ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్ లకు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉకార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని హర్ష మరియుజలదంకి మండలపార్టీ అధ్యక్షులు పులిగుంట మధు మోహన్ రెడ్డి, చంద్రబాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.